భైరవి - ఆది

వీడెవో యిదె - వింత దొంగ
వేడి పాలు వెన్న - వెరజిన దొంగ

వెలయనీట జొప్పు - వేసేటి దొంగ
తలగాననీక - దాగు దొంగ
తలకక నేల - దవ్వేటి దొంగ
తెలిసి సందెకాడ - దిరిగేటి దొంగ

అడుగుకింద లోక - మడచేటి దొంగ
అడరి తల్లికినైన - నలుగు దొంగ
అడవిలో నెల - వై యున్న దొంగ
తొడరి నీలికాసె - తోనుండు దొంగ

మోసమింతుల జేయు - ముని ముచ్చు దొంగ
రాసి కెక్కిన గు - ఱ్ఱంపు దొంగ
వేసాల కిటు వచ్చి - వేంకటగిరిమీద
మూసిన ముత్యమై - ముదమందు దొంగ

వెన్నదొంగ చిన్నికృష్ణుడు ఆటలో అరటిపండుగా వేంకటగిరిపై శ్రీవేంకటేశ్వరుడైనాడు. ఆ చిన్ని వెన్నదొంగ దశావతారుడైన దొంగల దొంగ. అన్నమాచార్యుల ఈ కీర్తనలో శ్రీ కృష్ణుడు వింతదొంగ శ్రీవేంకటేశ్వరుడు. దొంగ దశావతారాలెత్తినాడని చమత్కృతి.

ప్రళయ జల వలయపుటలలలో తేలియాడిన దొంగ (మీనం). మందరపర్వతం క్రింద దాగిన దొంగ ( కూర్మం). నీటినుండి భూమిని కోరతో త్రవ్వి తీసిన దొంగ (నరసింహం).

పాదముక్రింద జగత్తునంతటిని అదిమిన దొంగ వటువు వామనుడు. తల్లిమీద అలిగిన పరశురాముడు. అడవిలో కాపురమున్న దొంగ శ్రీరాముడు. నీలాంబర ధారియైన దొంగ బలరాముడు.

గోపస్త్రీలను వంచించిన మునిముచ్చు దొంగ శ్రీకృష్ణుడు. అశ్వాధిరూఢుడైన దొంగ కల్కి.  లీలావిలాసంగా ఇప్పుడు శ్రీవేంకటాద్రిపైన మందిరంలో మూసిన ముత్యంలాగ దాగుడుమూతలాడుతున్న దొంగ పరమేశ్వరుడు. అని మనోజ్ఞ సుందరమైన దశావతార సంకీర్తనం సంతరించారు ఆచార్యులు.